ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

# డా.వై యస్ ఆర్ కంటి వెలుగు

## మొదటి దశ

## ఆరోగ్య సిబ్బంది - ప్రాథమిక కంటి పరీక్షలకు సూచనలు

1. బాగా వెలుతురుగా ఉన్న గదిని కంటి పరీక్షల కొరకు ఎంపిక చేసుకోవాలి.
2. విజన్ కిట్ లోని 'E' చార్ట్ ను గదిలో / వరండాలో వెలుతురు ఉన్న వైపు ఉంచాలి.
3. 'E' చార్టుకు ఎదురుగా 3 మీటర్ల దూరమును విజన్ కిట్ లోని టేప్ సహాయముతో కొలిచి అక్కడ ఒక గుర్తును ఉంచాలి.
4. 'E' చార్ట్ నుంచి ఎదురుగా 3 మీటర్ల దూరములో ఉంచిన గుర్తు దగ్గర పాఠశాల విద్యార్థి ని ఉంచి చూపు పరీక్షను నిర్వహించాలి.
5. విద్యార్థి కంటి అద్దములు వాడుచున్నట్లయితే, కంటి అద్దములు ఉంచి చూపు పరీక్ష నిర్వహించాలి.
6. మొదట కుడి కంటిని, తరువాత ఎడమ కంటిని వేరువేరుగా చూపు పరీక్ష నిర్వహించాలి.
7. కుడి కన్ను పరీక్ష చేయునప్పుడు, ఎడమ కన్ను మీద ఎటువంటి వత్తిడి కలుకుండా మూసి ఉంచాలి.
8. అలాగే ఎడమ కన్ను పరీక్షచేయునప్పుడు, కుడి కన్నుమీద ఎటువంటి వత్తిడి కలుకుండా మూసి ఉంచాలి.
9. కుడి కన్ను, ఎడమ కన్ను వేరువేరుగా చూపు పరీక్ష కొరకు ఎదురుగా ఉన్న చార్ట్ లోని ముందువైపు ఉన్న పెద్ద "E" 4 అక్షరాలలో 3 అక్షరాలు, వెనుకవైపు ఉన్న చిన్న "E" 4 అక్షరాలలో 3 అక్షరాలు సక్రముగా చెప్పినచో చూపు బాగా ఉన్నట్లు, చెప్పకపోతే దృష్టిలోపము ఉన్నట్లుగా గుర్తించాలి.
10. సక్రమంగా ఉంటే ప్రాథమిక కంటి పరీక్షపుస్తకంలో N – అని, చెప్పకపోతే AB అని నమోదు చేయవలెను.
11. తదుపరి ప్రతి విద్యార్థి కుడి, ఎడమ కన్నులను టార్చిలైట్ సహాయముతో ఏమైనా లోపాలు (ఎరుపు, మెల్ల, కంటిపూత మొదలగునవి) కొరకు పరీక్షించాలి.

VIDYA_VIKASAM

12. చూపు పరీక్షను, టార్చిలైట్ పరీక్షా వివరాలను మొదటి దశ - విద్యార్థి మెడికల్ రికార్డు – I (కార్డు) మీద నమోదు చేసి సంతకము చేసి పాఠశాల విద్యార్థి చేతికి ఇవ్వవలెను. సక్రమంగా ఉంటే ప్రాథమిక కంటి పరీక్షపుస్తకంలో N – అని, చెప్పకపోతే AB అని నమోదు చేయవలెను.

13. పాఠశాల విద్యార్థి ని తదుపరి కంటి పరీక్షల కొరకు రిఫరల్ చేయబడినచో ఆ విషయాన్ని విద్యార్థికి తెలియచేయాలి.

14. ప్రాథమిక కంటి పరీక్షల వివరాలను స్కూల్ స్క్రీనింగ్ రికార్డు – I (పుస్తకము) లో కూడా నమోదు చేయవలెను.

15. ఆశా స్కూలు పుస్తకము లోని వివరాలను, "<u>వై యస్ ఆర్ కంటి వెలుగు</u>" ప్రత్యేక వెబ్ సైట్ (http://drysrkv.ap.gov.in) లో ప్రాథమిక / పట్టణ ఆరోగ్య కేంద్రంల లోని కంప్యూటర్ల ద్వారా యూసర్ id (user id), పాస్ వర్డ్ (password) ల సహాయముతో సంబంధిత ఏ ఎస్ యం (ANM) జాగ్రత్తగా తప్పులు లేకుండా నమోదు (upload) చేయాలి.

VIDYA_VIKASAM